క్లుప్తంగా

చాముండేశ్వరి అమ్మవారికి పూజలు


చాముండేశ్వరి అమ్మవారి కుంకుమార్చనలో భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేశారు. ఓడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

ఎమ్మెల్సీ విజయంపై హర్షం


మాట్లాడుతున్న ఎంపీపీ హరికృష్ణ

శివ్వంపేట(నర్సాపూర్): మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్‌కుమార్‌రెడ్డి గెలుపు పట్ల ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బీఆర్‌ఎస్ పటిష్టంగా ఉందన్నారు. మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయమే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయం కిటకిట


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): తునికి.. శ్రీనల్లపోచమ్మదేవి ఆలయం ఆదివారం భక్తులతో రద్దీగా కనిపించింది. ఉదయం ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద డప్పు చప్పుళ్లు .. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

బాధితుడికి ఎల్‌ఓసీ అందజేత


బాధిత కుటుంబసభ్యులకు ఎల్‌ఓసీ అందజేస్తున్న ఆవుల రాజిరెడ్డి, నాయకులు

నర్సాపూర్: పేదలకు అత్యవసర వైద్యం అందించేందుకు ఎల్‌ఓసీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. కౌడిపల్లి మండలం ఎర్రతండాకు చెందిన బాధితుడు రిత్విక్‌కు రెండున్నర లక్షల రూపాయల ఎల్‌ఓసీని అందజేశారు. అతను అనారోగ్యంతో బాధపడుతుండగా ప్రభుత్వం నుంచి వైద్యం కోసం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, పార్టీ నాయకులు సుహాసినిరెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపుపై హర్షం


మాట్లాడుతున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై ఎంపీపీ జంగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు జంగం రాఘవులు, మాజీ సర్పంచ్ గజవాడ నర్సింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మెదక్ కలెక్టరేట్: జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత తదితరులు


నిజాంపేట: పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి


టేక్మాల్ చౌరస్తాలో..

ఘనంగా ఆవిర్భావ వేడుకలు

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.


రామాయంపేట: జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్


పాపన్నపేట: మండల పరిషత్ కార్యాలయంలో..



చిన్నశంకరంపేట: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రోహిత్


నర్సాపూర్: కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జడ్జి


జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఆవుల రాజిరెడ్డి, పక్కన డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్


రేగోడ్: ఉద్యమకారులకు సన్మానం


వెల్దుర్తిలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ ప్రభుదాస్


మనోహరాబాద్: మండల పరిషత్ కార్యాలయం వద్ద..


కౌడిపల్లి(నర్సాపూర్): ఎంపీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రాజునాయక్ తదితరులు


కొల్చారంలో...


చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్‌లో..

కరుణించమ్మా.. పోచమ్మా..


బోనాలతో తరలివస్తున్న మహిళలు

మండలంలోని బేగంపేటలోని ఎస్సీ కాలనీ వాసులు ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు చేశారు. మహిళలు ప్రధాన వీధులగుండా బోనాలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. సంవృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవార్లను కోరుకున్నారు. ప్రతి ఏటా తల్లులకు బోనాలు చేయడం ఆనవాయితీ అని మహిళలు తెలిపారు. – బెజ్జంకి(సిద్దిపేట)

తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలి

ఎంపీపీ కృష్ణారెడ్డి


ప్రణీతను సన్మానిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): చిన్ననాటి నుండే మంచిగా చదివి, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పదో తరగతి ఫలితాల్లో 10జీపీఏ సాధించిన ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్యల కూతురు ప్రణీతను ఆదివారం ఆయన పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రేబర్తి పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ రామ్మోహన్, ఎంపీటీసీ సమ్మయ్య, జూనియర్ అసిస్టెంట్ ముదాసిర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టైపిస్టు ఆజం తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత



జగదేవ్‌పూర్(గజ్వేల్): అనారోగ్యంతో బాధపడుతున్న జగదేవ్‌పూర్‌కు చెందిన పనుగట్ల ధనుంజయ్‌కు చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా అండగా నిలిచారు. ఆయన కొద్ది నెలలుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న 1992 -93 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ధనంజయ్‌ను పరామర్శించి రూ.65వేలు అందించి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన నాయకులు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకలకు నార్సింగి మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, నార్సింగి ఎంపీటీసీ సత్యనారాయణ, అంచనూరి రాజేష్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, చిన్న కృష్ణాగౌడ్, చందు, రఫీ, రాజుగౌడ్, అన్వర్, రుక్మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి


పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ రఫీక్‌ఉన్నీసా అన్నారు. ఆదివారం పెద్దశంకరంపేటలోని బుగుడాలగల్లి ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా కొనసాగుతున్న పనులను ఆమె పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ వెంకటరాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు


రక్త పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

మనోహరాబాద్(తూప్రాన్): స్థానిక ఆర్‌ఎస్‌ఎస్‌లోని సేవా భారతికి చెందిన కమిటీ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూప్‌ల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మండలానికి చెందిన పలువురికి ఉచితంగా రక్త పరీక్షలను కూడా నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళి


వెల్మకన్నలో ఐలమ్మ విగ్రహం వద్ద జెండాను ఎగురవేస్తున్న రజక సంఘం సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆదివారం రజక సంఘం నాయకులు, సభ్యులు నివాళులు అర్పించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రజక సంఘం సభ్యులు ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989–90లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు కలిసి ఉత్సాహంగా గడిపారు. వివిధ చోట్ల స్థిరపడిన వారంతా ఎన్నోయేళ్ల తర్వాత కలుసుకుని క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులు గుర్తుచేసుకుని సందడి చేశారు. తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. – బెజ్జంకి(సిద్దిపేట)

ఎన్‌సీసీతో క్రమశిక్షణ అలవడుతుంది

గజ్వేల్‌రూరల్: ఎన్‌సీసీలో చేరడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ఆడిటోరియంలో సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ శిబిరంలో అందించే శిక్షణ స్వీయ క్రమశిక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీలో రోజువారీ జరిగే శిక్షణను, దాని ప్రాధ్యానతను వివరించారు. అనంతరం రాజగోపాల్‌పేట ఫైరింగ్ రేంజ్ వద్ద ఎన్‌సీసీ అధికారి శ్రీకాంత్‌రెడ్డి పర్యవేక్షణలో కేడెట్లు శిక్షణ పొందారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారి కెప్టెన్ డాక్టర్ భవాని తదితరులు పాల్గొన్నారు.